తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
22 జూలై 2026

## బీవీఆర్ఐటీకి మ్యాథ్‌వర్క్స్ జాతీయ అవార్డు

• MATLAB వినియోగంలో ప్రతిభకు ప్రతిష్ఠాత్మక గుర్తింపు



**నర్సాపూర్, జూలై 21 (జనంసాక్షి):** నర్సాపూర్ సమీపంలోని బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ)కి ప్రతిష్ఠాత్మక 'మ్యాథ్ వర్క్స్ క్రెడెన్షియలింగ్ అవార్డు–2026' లభించింది. బోధన, పరిశోధన, విద్యార్థుల ప్రాజెక్టుల్లో MATLAB/Simulink సాఫ్ట్‌వేర్‌ను సమర్థవంతంగా వినియోగిస్తున్నందుకు గుర్తింపుగా హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. శ్రీ విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ వైస్‌చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ దుబే, ఈఈఈ విభాగాధిపతి డా. రాయుడు, ఈసీఈ విభాగాధిపతి డా. సంజీవ రెడ్డి, ఈఈఈ విభాగ ప్రొఫెసర్ డా. భూపాల్ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా మ్యాథ్‌వర్క్స్ ఎడ్యుకేషన్ టీమ్ టెక్నికల్ మేనేజర్ విజ్జు రవిచంద్రన్, ప్రిన్సిపల్ ఇంజనీర్ రమణ రెడ్డి మాట్లాడుతూ.. తయారీ, రక్షణ–ఏరోస్పేస్, ఆటోమోటివ్, సెమీకండక్టర్స్, బయోటెక్నాలజీ, ఫార్మా తదితర రంగాల్లో పీయూబాడీ వినియోగం విస్తృతంగా పెరుగుతోందని తెలిపారు.జెనరేటివ్ ఏఐ, ఏజెంటిక్ ఏఐ ఆధారిత ప్రాజెక్టులు విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలకు దోహదపడుతున్నాయని, ప్రాజెక్టు ఆధారిత అభ్యాసాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు. విభాగాల మధ్య సమన్వయం, పరిశ్రమలతో అవగాహన ఒప్పందాలు,అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, MathWorks Challenge Projects, క్రెడిట్ కోర్సులు, విస్తృత నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు, తొలి సంవత్సరం విద్యార్థుల కోసం Engineering Exploration కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు.

## జాతీయ రహదారులపై ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

• స్పెషల్ సీఎస్, రవాణా రోడ్లు భవనాల శాఖ వికాస్ రాజ్
• అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
• హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్






**మెదక్ బ్యూరో, జూలై 21 (జనంసాక్షి):** జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యమని స్పెషల్ సీఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్ స్పష్టం చేశారు. జాతీయ రహదారులపై రోడ్డు భద్రత చర్యలపై స్పెషల్ సీఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, పోలీస్ శాఖ, జాతీయ రహదారి శాఖ అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ హాజరయ్యారు. స్పెషల్ సీఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ రహదారుల వెంట భారీ వాహనాలు, ట్రక్కులు పార్కింగ్ చేయవద్దని సూచించారు. నిర్దేశిత ప్రాంతాలు మినహా ఎక్కడా వాహనాలు పార్కింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. అలాగే రోడ్డుపై ఆక్రమణలు ఉండకుండా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు అధికారులు, పోలీసులు, జాతీయ రహదారుల అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే జాతీయ రహదారుల వెంట పోలీస్, రవాణా శాఖ అధికారుల పెట్రోలింగ్ వాహనాలు ఎప్పుడూ పెట్రోలింగ్ చేసేలా చూడాలని సూచించారు. ఆ వాహనంలో అత్యవసర సేవలు అందించే సామాగ్రి అందుబాటులో ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తమ జిల్లా పరిధిలో అన్ని ఆసుపత్రుల వివరాలు, ట్రామా కేర్ సెంటర్ల వివరాలు మ్యాపింగ్ చేసి అత్యవసర సమయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. అన్ని జిల్లాల్లో బ్లాక్ స్పాట్స్ గుర్తించి.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కేజీబీవీని సందర్శించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**జడ్చర్ల, జూలై 21 (జనంసాక్షి):** జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మధుసూదన్ నాయక్ మంగళవారం జడ్చర్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను, మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న వివిధ సివిల్ పనులను పరిశీలించి, వాటిని ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే పూర్తి చేయాలని ఎస్ఎస్ఏ అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించారు. అనంతరం స్టోర్‌రూమ్, డార్మిటరీలు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన వంటశాల, ఆహార పదార్థాల నిల్వ మరియు పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థినులకు నాణ్యమైన వసతి, పరిశుభ్రమైన వాతావరణం, సురక్షితమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మంజులాదేవి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నదియా, ఎస్ఎస్ఏ ఏఈ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## యెన్నం శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్ర మంత్రి హోదా కల్పించిన తెలంగాణ ప్రభుత్వం



**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 21(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విప్‌లు అయిన యెన్నం శ్రీనివాస్ రెడ్డి, చింతకుంట విజయ రమణ రావు, వేముల వీరేశం రాష్ట్ర మంత్రిహోదాను కల్పిస్తూ G.O.Rt.No.1064 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వ విప్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న యెన్నం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర మంత్రి హోదా కల్పించడం పట్ల మహబూబ్‌నగర్ నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఉత్తర్వుల ప్రకారం, స్టేట్ వారెంట్ ఆఫ్ ప్రిసిడెన్స్‌లోని ఆర్టికల్–18 ప్రకారం రాష్ట్ర మంత్రి హోదాకు సంబంధించిన అన్ని అధికారిక ప్రోటోకాల్‌లు, మర్యాదలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి వర్తిస్తాయి.ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి, శాసనసభలో ప్రభుత్వ తరఫున సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్న యెన్నం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర మంత్రి హోదా కల్పించడం ఆయన సేవలకు ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపుగా భావిస్తున్నారు.

## జాతీయ రహదారుల భద్రతా చర్యల అమలుపై వీడియో కాన్ఫరెన్స్

• జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు
• జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా






**మహబూబ్‌నగర్ బ్యూరో జూలై 21(జనంసాక్షి):** జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతా చర్యల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డి. జానకి తో కలిసి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు.రాష్ట్ర రవాణా, రోడ్డు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ హైదరాబాద్ నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల అమలు, వివిధ శాఖల బాధ్యతలు, సమన్వయ చర్యలపై వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్.పిలు, కమిషనర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ రహదారులపై అనధికారికంగా భారీ వాహనాలు నిలిపివేయకుండా కఠిన చర్యలు చేపట్టాలని, నిర్ణీత పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే వాహనాలను నిలపడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారులపై ఆక్రమణలను తొలగించడం, అక్రమ నిర్మాణాలను నివారించడం, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడం, పౌరుల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను బలోపేతం చేయడం, డ్రోన్ సర్వేల ద్వారా ఆక్రమణలను గుర్తించడం వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.అలాగే జిల్లా స్థాయిలో హైవే భద్రతా టాస్క్ ఫోర్స్‌ను సమర్థవంతంగా పనిచేయించేలా చర్యలు తీసుకోవాలని, పోలీసు, రవాణా శాఖ, జాతీయ రహదారుల సంస్థ, ఇతర సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంపొందించాలని సూచించారు.జాతీయ రహదారులపై నిఘా, పహారా వ్యవస్థను బలోపేతం చేయడం, అత్యవసర వైద్య సేవలు, రికవరీ వాహనాలు, ట్రక్ లే-బై సౌకర్యాలు, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, తగిన లైటింగ్, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు వంటి రహదారి భద్రతా చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను నిర్దేశిత గడువులోగా పూర్తిస్థాయిలో అమలు చేసి, శాఖలవారీగా అనుసరణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.

## ఆదర్శ గ్రామం మల్కాపూర్ బాగుంది

• మల్కాపూర్‌ను సందర్శించిన శ్రీలంక ప్రతినిధి బృందం



**తూప్రాన్, జూలై 21(జనంసాక్షి):** మండలంలోని మల్కాపూర్ ఆదర్శ గ్రామాన్ని మంగళవారం శ్రీలంక దేశానికి చెందిన ప్రజా ప్రతినిధుల బృందం ఎన్ఐఆర్డీ ఆధ్వర్యంలో సందర్శించారు. గత 10 సంవత్సరాలలో గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనులను సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ వారికి వివరించారు. మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, రాక్ గార్డెన్, డంపింగ్ యార్డ్ లను పరిశీలించారు. అంగన్వాడీల పనితీరు, జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వపరంగా అందుతున్న బెనిఫిట్స్ ను నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మల్కాపూర్ అంచలంచెలుగా అభివృద్ధి చెంది మోడల్ విలేజ్ గా మారిన తీరుతెన్నులపై శ్రీలంక ప్రజా ప్రతినిధుల బృందం సంతృప్తి వ్యక్తం చేశారు. అభివృద్ధి విషయంలో మల్కాపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ఇక్కడ అమలు చేస్తున్న పథకాలను శ్రీలంక దేశంలో కొనసాగిస్తామన్నారు. అనంతరం తూప్రాన్ మండల పరిషత్ కార్యాలయాన్ని శ్రీలంక ప్రజాప్రతినిధుల బృందం సందర్శించి అధికారుల పనితీరుపై ఆరా తీశారు.

# అన్నారం 261 భూ వ్యవహారంలో మరో సంచలన మలుపు

- కలెక్టర్‌ను ఆశ్రయించిన చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు పాలకవర్గం
- భూ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



**గుమ్మడిదల, జూలై 21 (జనంసాక్షి):** గుమ్మడిదల మండల పరిధిలోని అన్నారం గ్రామ సర్వే నంబర్ 261 భూ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఇప్పటికే ఈ అంశంపై 13 మంది కౌన్సిలర్లు అభ్యంతరాలు వ్యక్తం చేయగా, తాజాగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులంతా జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

సర్వే నంబర్ 261లో భూ అక్రమాలు, కబ్జాలు జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజాప్రతినిధులు కలెక్టర్‌ను కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారం ఇప్పటికే స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో, పాలకవర్గం మొత్తం ఒకే వేదికపైకి వచ్చి జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఫిర్యాదుపై జిల్లా యంత్రాంగం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై స్థానికంగా ఆసక్తి నెలకొంది. ప్రజా ఆస్తుల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, నిష్పక్షపాత విచారణ ద్వారా నిజానిజాలను బయటపెట్టాలని ప్రజాప్రతినిధులు కోరారు.

# గిరిజన గురుకులాల్లో 27న స్పాట్ అడ్మిషన్లు

- 5 నుండి 9 తరగతుల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీలు
- రీజనల్ కో ఆర్డినేటర్ ఎన్.గంగారామ్ నాయక్

**మెదక్/ కామారెడ్డి/ నిజామాబాద్**

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాల్లోని ఖాళీల భర్తీ కోసం ఈ నెల 27 న స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఆ సంస్థ రీజినల్ కో ఆర్డినేటర్ ఎన్.గంగారామ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఆ రోజు స్పాట్ కౌన్సిలింగ్ కు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని కోరారు. విద్యార్థులు అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుని కౌన్సిలింగ్ కు హాజరు కావాలన్నారు. గురుకులం సెట్ రాసిన విద్యార్థులకు తొలి ప్రాధాన్యమిస్తామన్నారు. అలాగే ఇతర గురుకులాల నుండి గిరిజన సంక్షేమ గురుకులాల్లో చేరే విద్యార్థులకు కూడా ప్రాధాన్యతా క్రమంలో సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి సూచించారు.

**కామారెడ్డిలో..**

ఉమ్మడి నిజామాబాద్ లోని నాగిరెడ్డిపేట, బాన్సువాడ, చీమన్ పల్లి గిరిజన సంక్షేమ బాలుర గురుకులాల్లో స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తామన్నారు. కామారెడ్డి పట్టణం లోని సరంపల్లి కొనసాగుతున్న నాగిరెడ్డిపేట పాఠశాలలో ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. వివరాల కోసం నాగిరెడ్డిపేట ప్రిన్సిపల్‌ను సంప్రదించాలన్నారు.

**ఎల్లారెడ్డిలో..**

మెదక్, హన్మాజీపేట, ఎల్లారెడ్డి, ఇందల్వాయి, నర్సాపూర్ బాలికల పాఠశాలల అడ్మిషన్ కౌన్సిలింగ్ ను ఎల్లారెడ్డిలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో నిర్వహిస్తామన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఎల్లారెడ్డి గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఉన్నాయన్నారు.

**కొడిపల్లిలో..**

మెదక్ జిల్లాలోని విద్యార్థులు (బాలురు) కొడిపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరు కావాలన్నారు.

నర్సాపూర్ జూనియర్ కళాశాల, నర్సాపూర్ సీఓఈ జూనియర్ కళాశాల, కొడిపల్లి పాఠశాల, జూనియర్ కళాశాలల్లో ఖాళీల భర్తీ ఉంటుందన్నారు.

## ఆర్.ఎం.పి కుటుంబానికి ఆర్థిక సాయం



**రామయంపేట జూలై 21 (జనంసాక్షి):** రామాయంపేట మండల ఆర్ఎంపి మరియు పీఎంపీ అసోసియేషన్ సభ్యుడు ఆర్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ కిషన్ ఆకస్మికంగా గుండె పోటుతో ఇటీవల మరణించాడు.రామాయంపేట మండల ఆర్ఎంపి డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చి 11000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపి తాము ఎప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి డాక్టర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్ దెబ్బతీస్తే కేసులు

**ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి హెచ్చరిక**



**పెద్ద శంకరంపేట, జూలై 21 (జనంసాక్షి):** పెద్దశంకరంపేటలో ట్రాక్టర్లకు ఇనుప చక్రాలు అమర్చి ప్రభుత్వ రహదారులపై సంచరిస్తూ రోడ్ల ను దెబ్బతీస్తే వాహన యజమానులపై ప్రజా ఆస్తుల ధ్వంసం చట్టం కింద కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి హెచ్చరించారు. వర్షాకాలంలో రైతులు, ట్రాక్టర్ యజమానులు నిబంధనలు పాటించి రహదారుల సంరక్షణకు సహకరించాలని సూచించారు.

## అప్రమత్తంగా.. ఉండాలి



**పాపన్నపేట, జూలై 21 (జనంసాక్షి) :** వర్షకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్యాధికారి గణేశ్వర్ అన్నారు. మంగళ వారం పాపన్నపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారికీ, సిబ్బందికి తగు సూచనలు చేశారు. వైద్యుడు అన్వర్, సిబ్బంది చందర్ తదితరులు ఉన్నారు.

## నీటిని నింపే క్రమంలో విషాదం

**పాపన్నపేట, జూలై 21 (జనంసాక్షి):** నీటిని ఇంటి నిత్యావసరాలకు వాడేందుకు ట్యాంక్ కు నింపే క్రమంలో ఓ వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన పొడ్చన్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు .. గ్రామానికి చెందిన ఎర్ర కిష్టయ్య (56) వ్యవసాయ పనులు చేసేవాడు. మంగళవారం ఉదయం ఇంటి వద్ద సంపు నుండి ఇంటి పై ఉన్న ట్యాంక్ కు మోటర్ ద్వారా నీటిని నింపే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యాడు. గమనించిన కుటుంబీకులు వెంటనే చికిత్స నిమిత్తం మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అతడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. మృతుడికి భార్య కమలమ్మ, వివాహమైన ఇరువురు కుమార్తెలు,కుమారుడు ఏసు గ్రామ సర్పంచ్ గా ఇటీవలే ఎన్నికయ్యాడు.

# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పరివర్తన్ సహకారంతో స్మార్ట్ అంగన్వాడి ప్రారంభోత్సవం



**చిన్నశంకరంపేట, జూలై 21 (జనంసాక్షి):** గజగట్లపల్లి గ్రామంలో ఎస్ఎం సెహగల్ ఫౌండేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్ సహకారంతో ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసిన స్మార్ట్ అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య, పరిశుభ్రమైన వాతావరణం మరియు మెరుగైన సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ఈ అంగన్‌వాడీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్ ప్రతినిధి ఆసియా, అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారు నాగభూషణం, కార్యదర్శి సంతోష్, అంగన్వాడీ టీచర్లు, వసంత, స్వప్న, ప్రధానోపాధ్యాయులు గాలయ్య, ఉపాధ్యాయులు, రమేష్, సీడీపీఓ ఎస్ఎం సెహగల్ ఫౌండేషన్ స్టేట్ ప్రోగ్రామ్ లీడ్,నీరజ్ దుబే, ప్రాజెక్ట్ లీడ్ శివ శరణప్ప, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌతమ్,సభ్యులు కావ్య, విక్రాంత్, విజయ, ప్రజ్ఞ, చాంద్‌బాషా పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**బెజ్జంకి, జూలై 21 (జనంసాక్షి):** మండలంలోని బేగంపేట గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి,ఆనందోత్సవాలతో స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ హాజరయ్యారు.అనంతరం ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే బహుభాషా వేత్త అని,రాజ్యసభ సభ్యుడిగా ఉంటూ జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారు అనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,బేగంపేట సర్పంచ్ ఏలా విజయ,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్,తలారివానిపల్లె సర్పంచ్ గండికోట సురేష్,ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి,సీనియర్ నాయకులు సోమ రాంరెడ్డి,జనగామ శంకర్,బర్లా శంకర్,రాజేందర్,గ్రామ శాఖ అధ్యక్షులు కొరివి లక్ష్మయ్య,బుర్ర అంజయ్య,యువజన నాయకుడు అరుణ్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,టెంపుల్ కమిటీ మాజీ చైర్మన్ జెల్ల ప్రభాకర్,మాజీ ఉపసర్పంచ్ బండి వేణు,కత్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ విలేకరిని పరామర్శించిన మాజీ కార్పొరేషన్ చైర్మన్



**అల్లాదుర్గం, జూలై 21 (జనంసాక్షి)** ఇటీవల అనారోగ్యానికి గురై కోలుకుంటున్నా సీనియర్ విలేకరి భూమయ్యను, మంగళవారం రాష్ట్ర మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి పరామర్శించారు. సందర్భంగా ఆయనకు కొనసాగుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. మనో ధైర్యంతో ఉండాలని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సాయికుమార్, మోహన్ రాథోడ్, లతీఫ్, కాజిం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక నిల్వలు సీజ్




**పాపన్నపేట, జూలై 21 (జనంసాక్షి) :** అనుమతి లేని ఇసుకను అధికారులు సీజ్ చేశారు. మండల పరిధిలోని కుర్తివాడ గ్రామంలో మంగళవారం ఖనిజశాఖ, పాపన్నపేట రెవెన్యూ,పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో 29 చోట్ల నిల్వ ఉంచిన ఇసుకను గుర్తించి సీజ్ చేశారు. ఈ ఇసుక 154 ట్రాక్టర్ల ట్రిప్పులుగా ఉందని అధికారులు తెలిపారు. సీజ్ చేసిన ఇసుక గ్రామ పాలనాధికారి ఆధీనంలో ఉన్నట్లుగా వెల్లడించారు. అధికారులు లక్ష్మీనారాయణ,శరత్,రాజు తదితరులు ఉన్నారు.

## పాఠశాల భోజన బియ్యం కలుషితం

- సివిల్ సప్లై అధికారులకు, ఎమ్మార్వో ఫిర్యాదు చేసిన సర్పంచ్ చేర్యాల రాజు, హెచ్ఎం సుశాంత్ కుమార్



**నంగునూర్, జూలై 21 (జనంసాక్షి):** నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకం కింద వస్తున్న బియ్యంలో పురుగులు వచ్చాయి అని సమాచారం అందుకున్న సర్పంచ్ చేర్యాల రాజు వెంటనే సంబందించిన, సివిల్ సప్లై అధికారులకు, ఎమ్మార్వోకు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన నంగునూర్ ఎమ్మార్వో , ఆర్ ఐ, పాఠశాలను సందర్శించి సివిల్ సప్లై అధికారులుకు మాట్లాడంతో ఒక గంట వ్యవదిలో ఈ బియ్యం తీసుకొని వేరే బియ్యం ఇవ్వాలి అని చెప్పి మళ్ళీ ఇలాంటి సమస్య రాకూడదు వస్తే కఠిన చర్యలు తీసుకుంటాం హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేర్యాల రాజు, హెచ్ఎం సుశాంత్ కుమార్ , ఉప సర్పంచ్ కలకుంట్ల యాదగిరి ,మాజీ సర్పంచ్ ఏల లత -కృష్ణ ఉప సర్పంచ్ కళకుంట్ల యాదగిరి మాజీ ఎంపిటిసి కళకుంట్ల నర్సిములు ,పిల్లి యాదగిరి ఆరుట్ల బల్ లింగం,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పరిశుభ్రత మన ఆరోగ్య భద్రత

- నాలుగో వార్డ్ కౌన్సిలర్ జైపాల్ నాయక్



**తూప్రాన్, జులై 21(జనంసాక్షి):** తూప్రాన్ మున్సిపాలిటీలోని డబుల్ బెడ్ రూమ్‌లో శానిటైజర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ తో కలిసి నాలుగో వార్డ్ కౌన్సిలర్ జైపాల్ నాయక్ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్నారు. ప్రజలు కూడా సహకరించాలని మన ఇంటి శుభ్రతని మన ఆరోగ్య భద్రత అని అందుకు ప్రజలు కూడా తమ ఇంటి చుట్టూ పరిశుభ్రత ఉంచుకోవాలని సూచించారు. చుట్టుపక్కల ప్రాంతంలోని పిచ్చి గడ్డి మొలవకుండా శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు కోరారు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో మున్సిపాలిని అగ్రపతంలో ఎల్లప్పుడూ ఉండాలని ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ జైపాల్ నాయక్ బిఆర్ఎస్ నాయకులు కొక్కొండ కాశిరెడ్డి మున్సిపల్ మేనేజర్ శ్రీకాంత్ సైన్ టీజర్ ఆఫీసర్ మధు విష్ణువర్ధన్ మునిసిపల్ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమీన్పూర్‌లో మంత్రుల పర్యటన

**అమీన్పూర్, జూలై21 (జనంసాక్షి):** అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలో రూ. 16.53 కోట్ల సిఎంసి సాధారణ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయుటకు కార్మిక, ఉపాధిశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, వైద్య - సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి సి. దామోదర రాజనరసింహ ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు, ఎమ్మెల్సీసి అంజిరెడి ఇతర ఎమ్మెల్సీలు విశిష్ట అతితులుగా విచ్చేయనునట్లు డిప్యూటీ కమిషనర్ కమిషనర్ ప్రదీప్ కుమార్ తెలిపారు.

## కాలనీలో సమస్యలు పరిష్కరించాలి



**అమీన్పూర్, జూలై 21 (జనంసాక్షి):** కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజు డిమాండ్ చేశారు. మంగళవారం పటేల్ గూడా, కిష్టారెడ్డి పేట పరిధిలోని ఆయా కాలనీల ప్రతినిధులతో కలిసి అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిష్టారెడ్డిపేట పటేల్ గూడా గ్రామాల పరిధిలో ఉన్న కాలనీలో ప్రజలు ఆ సమస్యలతో నిత్యం ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఆయనతోపాటు బిహెచ్ఇఎల్ మెట్రో కాలనీ సొసైటీ అధ్యక్షుడు నర్సింలు, ఉపాధ్యక్షుడు వినయ్, అయ్యా ప్రతినిధులు ఉన్నారు.

## పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**టేక్మాల్, జులై 21 (జనంసాక్షి):** జిల్లా వైద్యాధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్ రాథోడ్ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్సీ లో అందుబాటులో ఉన్న మందుల నిల్వలను పరిశీలించి, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఎన్‌సీడీ, టీబీ, ఎంసీహెచ్ కార్యక్రమాల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. 14-15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు అందిస్తున్న హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధులపై ప్రత్యేక అప్రమత్తతతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని లక్ష్యాలకు అనుగుణంగా సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో డాక్టర్ అనిత, జిల్లా కార్యక్రమ అధికారి డాక్టర్ హరిప్రసాద్, సీఏఓ కృష్ణవేణి, టీబీ సూపర్‌వైజర్లు సాయిబాబా, రాజు, నోడల్ అధికారి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్



**సదాశివపేట జూలై 21(జనంసాక్షి):** సదాశివపేట మండలం వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్ మంగళవారం బీఎల్ఓలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) దరఖాస్తు ఫారాలను స్వీకరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ ఒక్క ఓటు మిస్ కాకుండా ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ఫారాలను పూర్తి చేసి బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.


## తారా ప్రభుత్వ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**సంగారెడ్డి బ్యూరో, జూలై 21(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు 2026--27 విద్యా సంవత్సరానికి తారా ప్రభుత్వ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. ప్రవీణ తెలిపారు.
కళాశాలలో ఇంగ్లీషు-3, తెలుగు-2, బి.బి.ఏ-2, బి.బి.ఏ రిటైలింగ్-1, బి.కాం బి.ఎఫ్.ఎస్.ఐ-1, బి.కాం హెచ్.ఆర్-1, బి.సి.ఏ-2, రసాయన శాస్త్రం-1, ఫార్మసీ-1, ఆర్థిక శాస్త్రం-1, చరిత్ర-1, రాజకీయ శాస్త్రం-1, ప్రజా పరిపాలన-1, కంప్యూటర్ సైన్స్ మరియు అప్లికేషన్స్-4, డేటా సైన్స్-1, కృత్రిమ మేధస్సు-1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. సంబంధిత విభాగంలో పీజీ విద్యార్హతతో పాటు నెట్, సెట్ లేదా పీహెచ్‌డీ అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. బోధన అనుభవం ఉన్నవారికి కూడా ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు విద్యార్హతలు, బోధన అనుభవానికి సంబంధించిన ధ్రువపత్రాల ప్రతులు జత చేసి జూలై 23 సాయంత్రం 4 గంటలలోపు తారా ప్రభుత్వ కళాశాలలో సమర్పించాలని సూచించారు. అలాగే అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఒక జిరాక్స్ ప్రతులతో జూలై 24 ఉదయం 10 గంటలకు కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూ,బోధనా ప్రదర్శనకు తప్పనిసరిగా హాజరు కావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.
**సూచన:** మీరు పంపిన ప్రకటనలో 2026-27 విద్యా సంవత్సరం అని ఉండగా, దరఖాస్తు, ఇంటర్వ్యూ తేదీలు 2025గా ముద్రించబడ్డాయి. అవి 2026 కావాల్సి ఉండవచ్చు. అధికారిక ప్రకటనలో తేదీలను ఒకసారి నిర్ధారించుకోవడం మంచిది.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి

- మృతుల్లో తండ్రీ-కూతురు
- బంధువును తీసుకురావడానికి వెళ్తుండగా ప్రమాదం
- నిజాంపేట్ బాచేపల్లి 161 జాతీయ రహదారిపై ఘటన



**నిజాంపేట్, జూలై 21 (జనంసాక్షి):** నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి-161పై మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.
నాందేడ్ నుంచి హైదరాబాద్ విమానాశ్రయానికి వెళ్తున్న నలుపు రంగు స్కార్పియో (నంబర్: ఎంహెచ్-06-ఏఎన్-7306) అదుపు తప్పి బోల్తాపడింది.
ఉమ్రా యాత్ర ముగించుకుని విదేశాల నుంచి వస్తున్న తమ బంధువు మొబిన్‌ను హైదరాబాద్ విమానాశ్రయంలో స్వాగతించి తీసుకురావడానికి ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మంది స్కార్పియోలో ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.
ఈ ప్రమాదంలో నదీమ్ (30), ఆయన నాలుగేళ్ల కుమార్తె అనీబియా



సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన షామినా బేగం (50) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మరో యువకుడు నవీన్ (20) స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మిగిలిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.
ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.
విదేశాల నుంచి వస్తున్న బంధువును ఆనందంగా స్వాగతించేందుకు బయలుదేరిన కుటుంబంలో ఈ విషాదం చోటుచేసుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు.

## ప్రవీణ్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతల



**అమీన్పూర్, జూలై21 (జనంసాక్షి):**
అమీన్పూర్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ రెడ్డిని అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, దండు రమేష్ యాదవ్, మనే రవీందర్, మున్న, మహేష్, మహేష్ గౌడ్, ఈశ్వర్ రెడ్డి, మెగావత్ సురేష్ నాయక్, సత్తన్న ముదిరాజ్,కురుమ నరేష్ యాదవ్, దేవదానం, కొడకంచి రాజు, శ్రీకాంత్ యాదవ్, మస్తాన్ నాయుడు, కృష్ణ, సురేష్, షేక్ ఉమెర్, షేక్ జాబేర్ సీఐ ప్రవీణ్ రెడ్డిని కలిసి అభినందించారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా సేవలందించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా బీజేవైఎం
# నూతన అధ్యక్షుడు కందనూరి శ్రీనివాస్ గౌడ్



**వెల్దుర్తి, జూలై 21 (జనంసాక్షి):** జిల్లాలో బీజేవైఎం అభ్యున్నతి కోసం కృషి చేస్తానని కృషి చేస్తానని బీజేవైఎం నూతన జిల్లా అధ్యక్షుడ ఎదులపల్లి గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడు తెలిపారు. మంగళ వారం జిల్లా బీజేవైఎం అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన విలేకరులతో మాట్లాడారు.తనుకు బీజేవైఎం జిల్లా బాధ్యతలను అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్ రాంచందర్,, బీజేవైఎంరాష్ట్ర అధ్యక్షుడు శ్రీ గణేశ్ కుండెకు కృతజ్ఞతలు తెలిపారువెల్దుర్తి మండలంలోని మారుమూల గ్రామమైన ఎద్దులపల్లికి చెందిన శ్రీని వాస్ గౌడ్ విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలు కలిగి ఉండడంతో ఏబీవీపీలో కళాశాల స్థాయి నుండి విద్యార్థి సమస్యలపై అనేక ఉద్యమాలు చేసి అనేక బాధ్యతలు చేపట్టారు. కళాశాల అధ్యక్షుడి నుండి స్టేట్ జాయింట్ సెక్రటరీ వరకు బాధ్యతలు నిర్వర్తించారు. శ్రీనివాస్ గౌడ్ నాయకత్వ లక్షణాలను గుర్తించిన బిజెపి జిల్లాఅధిష్టానం బీజేవైఎం జిల్లా అధ్యక్షపదవినికట్టబెట్టింది.తనకు అప్పగించిన ఈ పదవికి న్యాయం చేస్తానని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# ప్రజా ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం

- **హుసెళ్ళిలో పారిశుధ్య చర్యలు**



న్యాల్‌కల్, జూలై 21, (జనంసాక్షి) : ప్రజా ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం అంటూ.. మండలంలోని హుసెళ్ళి గ్రామ పంచాయతీ సర్పంచ్, పంచాయతీ అధికారులు మెరుగైన పారిశుధ్యం కోసం ప్రత్యేక దృష్టి సాధించారు. మంగళవారం గ్రామ సర్పంచ్ ఎ.రేవంత్, కార్యదర్శి గోళయ్య స్వామిల పర్యవేక్షణలో గ్రామంలోని 8 వార్డుల్లో పారిశుధ్య చర్యలు చేపట్టారు. మురుగు కాలువల్లో నెలకొన్న, చెత్త, చెదారాన్ని తొలగించి, బ్లీచింగ్ పౌడర్ ను చల్లి మెరుగు పరిచారు. మరో రెండు, మూడు రోజుల్లో పంచాయతీ పరిధిలోని త్రాగునీటి ట్యాంకులను శుభ్రపరచి, శుద్ధి జలాన్ని గ్రామస్తులకు అందజేయనున్నట్లు గ్రామ సర్పంచ్ రేవంత్ పేర్కొన్నారు.

# కార్యకర్తకు భరోసాగా గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి,జూలై 21,(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామా నికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త భూషపాకుల రామకృష్ణను మంగళవారం పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న రామకృష్ణను ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఎలాంటి ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యకర్తలకు ఆపద సమయంలో తాను అండగా ఉంటానని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు వట్టెపు బాలయ్య,సింగం విజయ్ గౌడ్,మాజీ ఎంపీపీ పుట్ట రామిరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు నాగులు నాయక్,మార్చర్ల సర్పంచ్ కృష్ణారెడ్డి,వెల్దండ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, తలకొండపల్లి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సింగిల్ విండో
# అధ్యక్షులు నారమ్మగారి తిక్క రెడ్డి నివాళులు

- **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**పెబ్బేరు, జూలై 21 (జనంసాక్షి):** పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు నారమ్మగారి తిక్కరెడ్డి మృతి చెందారు. గ్రామ నాయకులు ఎన్ కృష్ణారెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసానికి చేరుకొని, తిక్క రెడ్డి గారి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తిక్క రెడ్డి గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, తిక్క రెడ్డి రైతుల సంక్షేమం, గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆయన మృతి కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా, గ్రామ ప్రజలకు, రైతు సమాజానికి తీరని లోటని, పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తో పాటు అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మండల అధ్యక్షులు వనం రాములు, పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, గ్రామ సర్పంచ్ హేమలత ముఖ్య నాయకులు వెంకటేష్ రాజశేఖర్ సాయినాధ్ మధు వేణు రెడ్డి వెంకటస్వామి సాకలి వేణు, బుచ్చన్న వేణు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

- **జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్**
- **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**






**మెదక్ బ్యూరో, జులై 21 (జనంసాక్షి):**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు మరియు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అన్ని జిల్లాలలో వేగవంతంగా పూర్తి చేసి, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన కాలంలోగా పూర్తి చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హుల పేర్ల తొలగింపు, ఓటరు వివరాల సవరణ వంటి ప్రక్రియలను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి సమగ్ర సమాచారాన్ని సేకరించాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ దరఖాస్తులను స్వీకరించి త్వరితగతిన ఆన్లైన్ పూర్తి చేయాలని తెలిపారు. అందిన ఫారాలు, దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాల వారీగా పురోగతిని ప్రతిరోజూ సమీక్షిస్తూ, పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను 83 % శాతం పూర్తి చేశామని, నిర్ణీత వ్యవధిలోనే అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు. గడువులోగా డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ , ఎన్నికల సూపర్డెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పునుంతల ఉపాధి హామీ అధికారులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ దిశానిర్దేశం

- **పథకం అమలులో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన**






ఉప్పునుంతల, జూలై 21 (జనం సాక్షి): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని "వికసిత్ భారత్ -- రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ" పేరుతో అమలు చేసే అంశంపై మంగళవారం అచ్చంపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఉప్పునుంతల మండలానికి చెందిన ఎంపీడీవో, ఏపీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, మేటీలు తదితర అధికారులతో ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పథకం అమలులో పారదర్శకత, నాణ్యత, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

అదేవిధంగా, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి పథకం ప్రయోజనాలు సమర్థవంతంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

# BRS, కాంగ్రెస్ వైఫల్యాలతోనే రాష్ట్రానికి నష్టం డి.కె. స్నిగ్ధా రెడ్డి



**కేటీదొడ్డి, జూలై 21(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీల వైఫల్యాలు, దూరదృష్టి లేని పాలన వల్లే తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా నష్ట పోయిందని బీజేపీ జిల్లా యువ నాయకురాలు డి.కె. స్నిగ్ధా రెడ్డి విమర్శించారు. మంగళవారం కె.టి.దొడ్డి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీపాద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా డి.కె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అప్పుల్లో కూరుకుపోయిందని ధ్వజమెత్తారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేవలం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతోనే సాగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూపాయి నిధులు కూడా రావడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో కమీషన్లు చెల్లించకపోతే కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా రాని దుస్థితి నెలకొందని ఆరోపించారు. కాంగ్రెస్, BRS పార్టీలు లోపాయికారీ ఒప్పంద రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని, ఈ రెండు పార్టీల దుష్పరిపాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ నాయకులు అబద్ధపు హామీలు, జూటా మాటలతో సిద్ధమవుతున్నారని, ప్రజలు ఆ మాయలో పడకుండా నాయకులు, కార్యకర్తలు అప్రమత్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కొనసాగుతున్న SIR ప్రక్రియను పార్టీ శ్రేణులు బాధ్యతాయుతంగా తీసుకుని చురుగ్గా పాల్గొనాలని కోరారు. తెలంగాణ ప్రజలకు పారదర్శకమైన, అభివృద్ధి కేంద్రితమైన సుపరిపాలన అందించగల ఏకైక పార్టీ బీజేపీయేనని, రాష్ట్ర ప్రగతి కేవలం బీజేపీ 'డబుల్ ఇంజన్ సర్కార్'తోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా దీజీవీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, కౌన్సిలర్ శాలన్న, ఉపసర్పంచ్ ఎర్రభీం రెడ్డి, కె.టి. దొడ్డి సీనియర్ నాయకులు యార్సన్ దొడ్డి హనుమంతు, అశోక్, రఘు, దేవేందర్ రెడ్డి, ఉమిత్యాల కర్రెప్ప, పాగుంట, సర్పంచ్ అంజనప్ప, ఉప సర్పంచ్ నర్సిరెడ్డి, కృష్ణ కాంత్, కొండన్న, అంపిరెడ్డి, కుచినెర్ల నరసింహులు, రంగాపురం కృష్ణ, గోవిందు, శంకర్ నాయక్, వాచ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**శివంపేట, జూలై 21(జనంసాక్షి):** శివ్వంపేట మండల పరిధిలోని పాంబండ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా ఈ నెల 22 న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పాంబండ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, గిరిజన తండాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు శివంపేట విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ మంగళవారం తెలిపారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం కు సంబంధించిన విషయాన్ని తెలియజేశారు. విద్యుత్ అంతరాయం సంబంధిత గ్రామాల ప్రజలు, రైతులు విద్యుత్ అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకుని తమ రోజువారీ పనులను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఆయన తెలిపారు. ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ నరేందర్ కోరారు.

## రైతులకు స్పష్టమైన హక్కులను కల్పించేందుకే "భూ రీ సర్వే"

- తహసిల్దార్ ప్రభువులు స్పష్టీకరణ



**న్యాల్‌కల్, జూలై 21, (జనంసాక్షి):** రైతుల భూ సమస్యలను శాశ్వత పరిష్కారం, స్పష్టతతో కూడిన హక్కులను కల్పించేందుకే ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం.. భూ.. "రీ సర్వే" కార్యక్రమాన్ని ప్రారంభించిందని మండల తహసిల్దార్ ప్రభువులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె. భాస్కర్ రెడ్డి లు పేర్కొన్నారు. మంగళవారం "భూ రీ సర్వే గ్రామ సభలు" కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని మిర్జాపూర్ (ఎన్), తాటిపల్లి గ్రామాల్లో గ్రామ సభలను ఏర్పాటు చేశారు. "భూ రీ సర్వే"తో.. భూ వివాదాలు తొలగడం, అర్హులైన రైతులకు భూహక్కులను కల్పించడం, భూ సంబంధిత పాత రికార్డులను డిజిటల్ రికార్డులుగా లక్ష్యంగా కార్యక్రమం కొనసాగుతోందని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, రెవెన్యూ అధికారుల బృందం, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ప్రజారోగ్యం, పౌరసేవలపై ప్రత్యేక దృష్టి..

- శిథిల భవనాలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు..
- మంచినీటి వృథా నివారణకు ఆదేశాలు..
- కమిషనర్ సాయికుమార్



**నర్సాపూర్, జూలై 21 (జనంసాక్షి):**
వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పురపాలక సంఘం కమిషనర్ చెరుకు సాయికుమార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులతో పౌరసేవలు, పారిశుద్ధ్యం, పట్టణాభివృద్ధికి సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు.
ప్రస్తుతం వర్షాల కారణంగా కూలిపోయే ప్రమాదం ఉన్న శిథిల భవనాలను గుర్తించి, వాటి యజమానులకు తొలగింపు లేదా మరమ్మతుల కోసం నోటీసులు జారీ చేయాలని వార్డు అధికారులకు సూచించారు. పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. మంచినీటి వృథాను నివారించేందుకు ప్రతి కుళాయికి కంట్రోల్ వాల్వ్‌లు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ సిబ్బందికి సూచించారు. అలాగే తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా పనిచేయని మోటార్లను వెం టనే మరమ్మతు చేయాలని ఆదేశించారు.
వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణ మందులు, అవసరమైన పనిముట్లు అందుబాటులో ఉంచి పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేయాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. అధికారు లు, సిబ్బంది విధుల్లో సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కమిషనర్ స్పష్టం చేశారు.సమావేశంలో మున్సిపల్ మేనేజర్ వైట్ల మధుసూదన్, టౌన్ ప్లానింగ్ అధికారి స్రవంతి, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్చారంలోని సత్యసాయి ఆగ్రో రైస్ మిల్‌లో భారీ అక్రమాలు

- తనిఖీల్లో భారీ స్థాయిలో ధాన్యం కొరత వెలుగులోకి....
- రైస్‌మిల్ యజమాని డి. శ్రీనివాస్ పై ఎసెన్షియల్ కమోడిటీస్ (ఈసీ) చట్టం-1955లోని 6-ఏ సెక్షన్ కింద కేసు నమోదు...
- జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద



**కొల్చారం, జూలై 21(జనంసాక్షి):**
మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి ఆగ్రో రైస్ మిల్ ఇండస్ట్రీస్‌లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్మెంట్, పౌర సరఫరాల శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో భారీ స్థాయిలో ధాన్యం కొరత వెలుగులోకి వచ్చింది.
జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద తెలిపిన వివరాల ప్రకారం, జూలై 20న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్మెంట్ బృందం, జిల్లా పౌర సరఫరాల అధికారి, అసిస్టెంట్ పౌర సరఫరాల అధికారి, సివిల్ సప్లైస్ ఇన్‌స్పెక్టర్‌లు కలిసి రైస్ మిల్‌ను తనిఖీ చేశారు.
తనిఖీల్లో ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించిన 3,029.960 మెట్రిక్ టన్నుల ధాన్యం (75,749 బస్తాలు) నిల్వలో లేకపోవడం గుర్తించారు. ఈ ధాన్యం విలువ రూ.7,17,79,752.40గా అధికారులు అంచనా వేశారు.
ఈ నేపథ్యంలో రైస్ మిల్ యజమాని డి. శ్రీనివాస్పై ఎసెన్షియల్ కమోడిటీస్ (ఈసీ) చట్టం-1955లోని 6-ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. తదుపరి చర్యల కోసం పూర్తి నివేదికను మెదక్ జిల్లా కలెక్టర్‌కు సమర్పించినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## నోయిడా కార్మిక ఉద్యమానికి సంఘీభావంగా సిఐటియు ఆధ్వర్యంలో విరాళాల సేకరణ




**మాగనూర్, జూలై 21, (జనంసాక్షి):** నోయిడా కార్మిక ఉద్యమానికి సంఘీభావంగా సిఐటియు ఆధ్వర్యంలో విరాళాల సేకరణ నోయిడా కార్మిక ఉద్యమానికి సిఐటియు ఆధ్వర్యంలో మాగనూరు మండల కేంద్రంలో మంగళవారం రోజు విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవిందరాజ్ మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని నోయిడాలో ఓ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనాల కోసం మెరుగైన పని పరిస్థితుల కోసం ఉద్యమిస్తున్న కార్మికులపై యోగి ప్రభుత్వం నిరంకుశంగా అణచివేస్తున్నదని కార్మిక నేతలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నదని విమర్శించారు. వందలాది కార్మికులపై అక్రమ కేసులు బనాయిస్తున్నదని మండి పడ్డారు. నోయిడా కార్మికులు చేస్తున్న పోరాటానికి దేశవ్యాప్తంగా సిఐటియు మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న కార్మిక నేతలకు సిఐటియు అండగా ఉంటుందని తెలిపారు. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా విరాళాలు సేకరించి నోయిడా కార్మిక ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలుస్తుందని తెలిపారు. నోయిడా కార్మికు ఉద్యమంలో సంప్రదాయ సంఘాలు ఏవి కూడా లేవని కార్మికులే తమ దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొనేందుకు ,కనీస వేతనం అమలు చేసుకునేందుకు ఒకటై పోరాట బాట పట్టారని అన్నారు. 3310 విరాళాలు ప్రజల నుండి వ్యాపారస్తుల నుండి సమకూరాయాని సిఐటియు రాష్ట్ర కమిటీ ద్వారా నోయిడా కార్మిక ఉద్యమానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మాగనూరు మండల నాయకులు భరత్ కుమార్, వాకిటి వెంకటయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

## అధిక వేగం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం

- ప్రమాదఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి
- బాచేపల్లి రోడ్ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం బాధాకరం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి బ్యూరో, జూలై 21 (జనంసాక్షి):**
అధిక వేగం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. కల్హేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాచేపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారి-161పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, రహదారి పరిస్థితి, వాహనం వేగం తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకుని, ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు.
గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, మృతుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై కల్హేర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... అధిక వేగం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు. దూర ప్రయాణాలకు బయలుదేరే ముందు తగినంత విశ్రాంతి తీసుకుని అప్రమత్తంగా వాహనాలు నడపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బాచేపల్లి రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం బాధాకరమన్నారు.

## చలో హైదరాబాద్ సభను విజయవంతం చేద్దాం




మల్దకల్ జులై 21(జనంసాక్షి)తెలంగాణ రాష్ట్ర కంట్రీ బ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టిఎస్ సిపిఎస్ ఈయూ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేయాలని ఆగస్టు 23వ తేదిన చలో హైదరాబాద్ కార్యక్రమం పోస్టర్ను భోజన విరామ సమయంలో మంగళవారం మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీలతరెడ్డి పోస్టర్ ఆవిష్కరణ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ గత 22 ఏళ్లుగా సిపిఎస్ ఉద్యోగుల, ఉపాధ్యాయుల తీవ్రమైన సామాజిక అభద్రతతో బతుకుతున్నారని అన్నారు. రిటైర్ట్ అయిన సీపీయస్ వారి సంఖ్య 5 వేలు దాటినా ఎవరికి పెన్షన్ 5 వేలు దాటలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చే వాటా, ప్రభుత్వ ఉద్యోగుల జీతాల నుంచి కట్ చేసే సొమ్ము రెండింటినీ ప్రాన్స్ అకౌంట్‌లో జమ చేస్తున్నారు.
రామాంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ విధనాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్, గతంలో జార్ఖండ్ చత్తీస్ ఘడ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానాన్ని తెచ్చినట్లుగానే తెలంగాణలో కూడా తీసుకు రావాలని కోరారు. ఈ సభకు మన జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని విజవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత రెడ్డి,జిల్లా అధ్యక్షులు నాగరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కురుస్తున్న వర్షం.. అన్నదాతల హర్షం..!

• ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద రైతుల సందడి



**న్యాల్‌కల్, జూలై 21, (జనంసాక్షి):** మండలంలోని పలు ఎరువుల విక్రయ కేంద్రాలు అధిక సంఖ్యలో రైతుల రాకతో సందడి సందడి నెలకొంది. గత పక్షం రోజులుగా వర్షాలు లేక దిగాలు చెందిన అన్నదాతలకు రెండు, మూడు రోజులుగా అడపాదడపా, మోస్తారు వర్షాలతో రైతులకు కాస్త ఊరట కలిగింది. రైతుల సౌకర్యార్థం అవసరం మేరకు యూరియా, తదితర ఎరువులను విక్రయించేందుకు విక్రయ కేంద్రాల వద్ద మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ ఏర్పాట్లు చేయడంతో మండలంలోని అధిక సంఖ్యలో రైతులు ఎరువులను కొనుగోలు చేసేందుకు విక్రయ కేంద్రాల వద్దకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ మేరకు మంగళవారం న్యాల్ కల్ లోని డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రం, ప్రభుత్వ, ప్రవేట్ విక్రయ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. నిబంధనల మేరకు ఎరువులను విక్రయించాలని ఏవో విక్రయ కేంద్రాల నిర్వాహకులకు ఏవో ఆదేశించారు.
పెంపొందించడమే హెడ్‌బాయ్ హెడ్ గర్ల్ ఎన్నికలు

## ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడమే హెడ్ బాయ్ హెడ్ గర్ల్ ఎన్నికలు



**వెల్దుర్తి, జూలై 21 (జనంసాక్షి):** వెల్దుర్తి ప్రభుత్వ పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో విద్యార్థి విద్యార్థులు ఉత్సాహంగా ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు .అనంతరం జరిగిన ఎన్నికల ఫలితాలలో పదవ తరగతి విద్యార్థి బి. అజయ్ గౌడ్ హెడ్ బాయ్‌గా, సదాల లిఖిత హెడ్ గర్ల్స్‌గా ఎన్నికయ్యారు.విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య అభినందించి, విద్యార్థులకు ఆదర్శ నాయకులుగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈసందర్భంగా పాఠశాల హెచ్ ఎం మాట్లాడుతూ,విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత మైన పౌరసత్వాన్ని ఈఎన్నికలప్రధాన ఉద్దేశ్యంఅని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి,శ్రీనివాసరావు,నర్సింహారెడ్డి, చార్లెస్, నవనీత, అమూల్య, సునీత, వెంకట్ రెడ్డి, ధనరాజ్,జయసుధ, ప్రశాంతి దేవి, రేణుకా దేవి, రాములు పాల్గొన్నారు.

## లింగాలలో ప్రత్యేక తనిఖీలు - బాలికను సంరక్షణకు అప్పగించిన అధికారులు

**లింగాల, జూలై 21 (జనంసాక్షి):** ఆపరేషన్ ముస్కాన్--12 కార్యక్రమంలో భాగంగా మంగళవారం లింగాల గ్రామంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన ముస్కాన్ బృందం వాసవి కిరాణా దుకాణంలో పని చేస్తున్న ఓ మైనర్ బాలికను గుర్తించి రక్షించింది. అనంతరం ముస్కాన్ బృందం ఫిర్యాదు మేరకు దుకాణ యజమాని కొత్త గౌరీ శంకర్‌పై లింగాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రక్షించిన బాలికను సంబంధిత అధికారుల సంరక్షణకు అప్పగించి, తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని లింగాల ఎస్సై ఎం. చంద్రకాంత్ తెలిపారు. బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టవిరుద్ధమని, అలాంటి ఘటనలు గుర్తించిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలు కూడా బాలల హక్కుల పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బంగారు పతక విజేతకు ఘన సన్మానం

• సాయి ప్రవల్లికకు రూ.1 లక్ష ఆర్థికసాయం
• సర్పంచుల సంఘం అధ్యక్షుడు కాయితి ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి,జూలై 21(జనంసాక్షి):** అండర్-23 ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2026లో మహిళ ల 4×400 మీటర్ల రిలేలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ అథ్లెట్ సాయి ప్రవల్లికకు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు కాయితి ఆశాదీప్ రెడ్డి ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను అభినందించి శాలువాతో సత్కరించారు. 2028 ఒలింపిక్స్‌కు సన్నాహాలు చేస్తున్న సాయి ప్రవల్లికకు ప్రోత్సాహకంగా రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని ఆశాదీప్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాయి ప్రవల్లిక విజయం తెలంగాణకే కాక దేశానికీ గర్వకారణమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రపంచ స్థాయి క్రీడాకారులు ఎదగగలరని ఆమె నిరూపించారని కొనియాడారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందని, వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే అంత ర్జాతీయ వేదికలపై మరిన్ని విజయాలు సాధించగలరని పేర్కొన్నారు. 2028 ఒలింపిక్స్‌లో సాయి ప్రవల్లిక భారత త్రివర్ణ పతాకాన్ని మరింత ఎత్తుకు ఎగురవేసి దేశానికి మరో పతకం అందించాలని ఆకాంక్షించారు.

## నీట్ అవకతవకలకు

# బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

• పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది.
• సోనం వాంగ్‌చుక్ ఉద్యమాన్ని అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం
• ఉమ్మడి పాలమూరు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు,కృష్ణయ్య డిమాండ్..



**గండీడ్,జూలై 21(జనంసాక్షి):** నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు,పేపర్ లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య డిమాండ్ చేశారు.పరీక్షల నిర్వహణలో జరిగిన లోపాలు దేశ విద్యా వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీశాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.నీట్ పరీక్షల అవకతవకలపై ప్రశ్నిస్తూ పర్యావరణవేత్త సోనం వాంగ్‌చుక్ చేపట్టిన ఉద్యమాన్ని అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు.ఈఅంశంపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం పాటించడం సమంజసం కాదని ప్రశ్నించారు.పేపర్ లీకేజీలు,అవినీతి ఆరోపణలు దేశంలోని పరీక్షల నిర్వహణ వ్యవస్థలో ఉన్న తీవ్రమైన లోపాలను బహిర్గతం చేశాయని కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ పరిణామాలతో లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పరీక్షల మాఫియాపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని,ఒక్కవిద్యార్థి కూడా నష్టపోకుండా పటిష్టమైన వ్యవస్థను రూపొందించాలని కోరారు.దేశవ్యాప్తంగా నిర్వహించే వైద్య ప్రవేశ పరీక్షల నిర్వహణను వికేంద్రీకరించి,పూర్తి పారదర్శకతతో నిర్వహించేలా సమగ్ర సంస్కరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పరీక్షల నిర్వహణలో విశ్వసనీయతను పునరుద్ధరించే చర్యలు అత్యవసరమని ఆయన అన్నారు.

## వాటర్ హీటర్ షాక్‌తో మహిళ మృతి

**గట్టు, జూలై 21 (జనంసాక్షి);**
గట్టు మండల కేంద్రంలో వాటర్ హీటర్ ఉపయోగిస్తున్న సమయంలో విద్యుత్ షాక్ తగిలి ఓ మహిళ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని గట్టు ఎస్సై శేఖర్ గౌడ్ తెలిపారు.
ఎస్సై వివరాల ప్రకారం, గట్టు గ్రామానికి చెందిన రేణుక (24) మంగళవారం తన నివాసంలో నీటిని వేడి చేసేందుకు వాటర్ హీటర్‌ను ఉపయోగించింది.
అనంతరం హీటర్‌ను నీటి నుంచి బయటకు తీసే సమయంలో విద్యుత్ షాక్ తగలడంతో ఆమె అక్కడికక్కడే అపస్మారక స్థితికి చేరుకుంది.కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను గట్టు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.మృతురాలి భర్త రామాంజ నేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలికి భర్తతో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

## హరితహారం కార్యక్రమం ప్రారంభం

• ఉపాధి హామీ కూలీల సమస్యలపై చర్చ

**తెలకపల్లి, జూలై 21 (జనంసాక్షి):**
తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో సోమవారం ప్రధాన రహదారుల వెంట ఉపాధి హామీ కూలీలతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్, ఉప సర్పంచ్ వారణాసి శ్రీనివాసులు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మమ్మిళ్లపల్లి యాదయ్య ప్రారంభించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్ మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి, వారు చేసిన పనులకు సంబంధించిన వేతనాలు సకాలంలో జమ అవుతున్నాయా లేదా అని ఆరా తీశారు. కొందరు కూలీలకు వేతనాలు జమ కాలేదని గుర్తించి, అందుకు కారణమైన సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించేలా ఉపాధి హామీ అధికారులతో మాట్లాడి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వాటర్ శివ, వాటర్ లక్ష్మణ్, రాజేందర్, కాంగ్రెస్ నాయకులు సుబ్బయ్య, ఎం.డి. ఫరీద్, ఫీల్డ్ అసిస్టెంట్‌తో పాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు



## ప్రమాద నివారణకు రిక్రియేషన్ క్లబ్ ముందడుగు



**వెల్దండ, జూలై 21 (జనంసాక్షి):** వెల్దండ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో రోజురోజుకీ పెరుగుతున్నటువంటి రోడ్డు ప్రమాదాలను నివారించడానికి వెల్దండ రిక్రియేషన్ క్లబ్ ముందడుగు వేసింది. ప్రమాదాల నివారణలో భాగంగా వెల్దండ సిఐ రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో వెల్దండ రిక్రియేషన్ క్లబ్ ప్రెసిడెంట్ యెన్నం శ్రీనివాస్ రెడ్డిని సంప్రదించగా క్లబ్ మెంబెర్స్ దాతృత్వం చాటుకున్నారు. రిక్కులేషన్ క్లబ్ సభ్యుల అందరి సహకారంతో వెల్దండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నేషనల్ హైవే ఎన్.హెచ్ 765 మీద ఉన్న రాగాయిపల్లి నుండి జేపీ నగర్ వరకు ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలలో రోడ్డు మధ్యలో అతివేగంగా వెళ్లి ఓవర్ టేకింగ్ చేసే సమయంలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని పరిశీలించారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో రూ.1.5 లక్షల రూపాయలతో మంగళవారం బుల్లార్డ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్సై యుగంధర్ రెడ్డిలు మాట్లాడుతూ.. రోడ్డుపై డివైడర్లు మూలమలుపులు మరియు జంక్షన్ ల వద్ద రక్షణ కవచాలుగా (బుల్లార్డ్స్) రోడ్డు భద్రత స్తంభాలు రక్షణగా నిలుస్తాయన్నారు.రోడ్డు ప్రమాద నివారణకు సహకరించిన రిక్రియేషన్ క్లబ్ వారికి వెల్దండ పోలీసులు, వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ మద్యం విక్రయాలు

• రెండు దాబాలపై కేసులు

**మక్తల్, జూలై 21 (జనంసాక్షి):**
మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జక్లేరు గ్రామ శివారులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న రెండు దాబాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. సోమవారం హెడ్ కానిస్టేబుల్ టి. తిరుపతయ్య జక్లేరు శివారులో గల దాబాలను తనిఖీ చేయగా, అక్కడ అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించారు.
వెంటనే రెండు దాబాలలో సోదాలు నిర్వహించి వివిధ కంపెనీలకు చెందిన బీర్, మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. సుమారు 13 లీటర్ల మద్యం, అంచనా విలువ రూ. 7,425 స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, స్వాధీనం చేసుకున్న మద్యాన్ని సీజ్ చేసి తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు మక్తల్ పోలీసులు తెలిపారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. మహిళ మృతి..

• మరొక్కరికి తీవ్ర గాయాలు

**గండీడ్, జూలై 21(జనంసాక్షి):** గండీడ్ మండలంలోని గొల్లగడ్డ గేటు వద్ద మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.పోలీసుల వివరాల ప్రకారం.. కపులాపూర్ గ్రామానికి చెందిన,మాలికాడి బుగ్గమ్మ, అశోక్‌లు ఉదయం కోస్గి నుంచి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి తిరిగి వస్తున్నారు. ఈక్రమంలో గొల్లగడ్డ గేటు వద్ద వెనుక నుంచి అతివేగంగా వచ్చిన షిఫ్ట్ డిజైర్ కారు(ఏ+ 38 ౧ 1707)నెంబర్ గల వాహనం బైక్‌ను ఢీకొట్టింది. ఈప్రమాదంలో ఇద్దరూ రోడ్డుపై పడిపోగా తీవ్ర రక్తగాయాలయ్యాయి.స్థానికుల సమాచారంతో అంబులెన్స్‌లో ఇద్దరినీ మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలో మాలికాడి బుగ్గమ్మ మృతి చెందింది.అశోక్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స అందిస్తున్నారు.ప్రమాదానికి కారణమైన కారును మద్దూరు మండలం దొరేపల్లి గ్రామానికి చెందిన ఇరారం శ్రీను నడుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.మృతురాలి మేనల్లుడు మాలికాడి రాజేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు,మహమ్మదాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన ఎన్ఫోర్స్మెంట్ డిటి



**మల్దకల్,జూలై 21(జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఉన్న రేషన్ దుకాణాలను ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ ప్రశాంత్ గౌడ్ తనిఖీలు చేపట్టారు. మంగళవారం మండల కేంద్రం లోని మూడు రేషన్ షాపులను, తనిఖీలు చేసి రిజిస్టర్లను ఈపాస్ యంత్రాలను స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండల కేంద్రం లోని ఉన్న రైస్ మిల్లు ప్రభుత్వానికి సరఫరా చేస్తున్న రేషన్ బియ్యంను తనిఖీ చేపట్టారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## భక్తిపారవశ్యంలో గోపాలపేట..

• పెద్దమ్మ బోనాలతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభ





**గోపాలపేట, జూలై 21(జనంసాక్షి):** గోపాలపేట గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం సోమవారం భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామంలోని ఆడపడుచులు, కోడళ్లు రంగురంగుల సంప్రదాయ వస్త్రధారణలో తలపై బోనాలు ఎత్తుకుని “జై పెద్దమ్మ తల్లి” నినాదాలతో ఊరేగింపులో పాల్గొని భక్తి పారవశ్యాన్ని చాటారు. తప్పెట్ల మోత, డప్పుల నాదం, డీజే సందడితో గ్రామ వీధులన్నీ మార్మోగగా, యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తులతో గ్రామమంతా కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కర్రోల స్వప్న-భాస్కర్ దంపతులు పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలకు సుఖశాంతులు, పాడిపంటల సమృద్ధి, ఆయురారోగ్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఈ మహోత్సవం గోపాలపేటలో భక్తి, ఉత్సాహాల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించబడింది.

## అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలి: షిటీమ్ పోలీసులు



**నారాయణపేట, జూలై 21(జనంసాక్షి):** అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు,ప్రధానంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని షి టీం పోలీసులు తెలిపారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మంగళ వారం నారాయణపేట మండలం, బైరం కొండ గ్రామంలోని స్కూల్లో షి టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, బాల్యవివాహాలు, సెల్ఫోన్ అధిక వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సైబర్‌క్రైమ్ పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు చెనప్ప మాట్లాడుతూ ఇంటి నుండి పాఠశాలకు పాఠశాల నుండి ఇంటికి వెళ్లే సమయంలో అపరిచిత వ్యక్తుల నుండి విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని మరియు అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మాట్లాడిన లేదా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసిన అమ్మాయిలతో ఫోటోలు దిగి మోసం చేసిన లేదా ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించిన బ్లాక్ మెయిల్ చేసిన ఇబ్బందులకు గురి చేసిన వారి వెంటపడిన, వేధించి సతాయించిన వెంటనే షి టీం నెంబర్ 8712670398 కాల్ చేయాలని మీ పేరు డీటెయిల్స్ వివరాలు గోప్యంగా ఉంచబడతా యని తెలిపారు.అలాంటి పనులు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఆకతా యిలు ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే జిల్లా షీటీంకి ఫిర్యాదు చేయా లని కోరారు. సైబర్ మోసాలకు గురై బాధితులు డబ్బు రూపకంగా నష్టపోయిన యెడల వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయాలని మరియు ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికమయ్యాయని ప్రజలు జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, జ్యోతి, కవిత,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**మద్దూరు, జూలై 21 (జనంసాక్షి):** మద్దూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యాశాఖ మొత్తం 12 అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ బి. కృష్ణారెడ్డి తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, కామర్స్, గణితం, ఫిజిక్స్, రసాయన శాస్త్రం, జువాలజీ, బాటనీ, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో ఒక్కో పోస్టు చొప్పున భర్తీ చేయనున్నారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 23వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పీజీలో కనీసం 55 శాతం మార్కులు ఉండి, నెట్ లేదా సెట్ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

## చేనేత కార్మికులకు సహకారాలు అందించండి

• అయిజ చేనేత అధ్యక్షులు దాన్ వీరన్న



**అయిజ, జూలై 21(జనంసాక్షి):** గద్వాల చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులను కలిసిన అయిజ చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం. అయిజ చేనేత సహకార సంఘం ఎన్నికల్లో ఘన విజయం సాధించి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులు గద్వాల చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు ఇందిరని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, చేనేత కార్మికుల సంక్షేమం కోసం శాఖ సహకారం అవసరమని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిజ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు దాన్ వీరన్న, ఉపాధ్యక్షుడు షర్ఫుద్దీన్, కార్యదర్శి పసలాది బసవరాజు, మేనేజర్ సత్యనారాయణ హాజరయ్యారు.

## పేపర్ లీకులపై ప్రశ్నిస్తే లాఠీచార్జా?: ధరూర్ రవి



**ధరూరు, జూలై 21 (జనంసాక్షి):** ప్రధాని మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలివిద్యార్థులపై పడ్డ ప్రతి లాఠీ దెబ్బకూ బీజేపీ మూల్యం చెల్లించుకోక తప్పదుయువతకు అండగా కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది: యువజన కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ జనరల్ సెక్రటరీగద్వాల, ప్రతినిధి:కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అసమర్థ పాలనపై, నిరంతర పేపర్ లీకులకు వ్యతిరేకంగా శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులపై కాషాయ పాలకులు చేసిన లాఠీచార్జిను టీపీసీసీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, యువజన కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ధరూర్ రవి తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.భావి భారత పౌరులను తీర్చిదిద్దే యువతపై లాఠీలు ప్రయోగించడం మోదీ ప్రభుత్వ అహంకారానికి, నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ధరూర్ రవి మండిపడ్డారు. పేపర్ లీకులతో విసిగిపోయి, తమ న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులను శత్రువుల్లా చూస్తూ, బూటుకాళ్ల కింద తొక్కిపడేయడమేనా మీ ‘అచ్చే దిన్’ మోదీ సర్కార్..? అని ఆయన ప్రశ్నించారు. ఈ దేశంలో విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టించినందుకు బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులపై పడ్డ ప్రతి లాఠీ దెబ్బకు, చిందిన ప్రతి రక్తపు బొట్టుకూ భారతీయ జనతా పార్టీ ప్రజాక్షేత్రంలో భారీ మూల్యం చెల్లించక తప్పదని ధరూర్ రవి హెచ్చరించారు. తమ భవిష్యత్తు కోసం ఆందోళనలు చేస్తున్న యువతకు, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, వారి హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## రాచూరులో కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు బహిర్గతం

• సర్పంచికి సమాచారం లేకుండానే హైమాస్ట్ లైట్ల ప్రారంభం

• అధికార పార్టీలో రెండు గ్రూపుల చర్చ

**వెల్దండ, జూలై 21 (జనంసాక్షి):**

మండల పరిధిలోని రాచూరు గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న వర్గ విభేదాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. గ్రామంలో ఇటీవల ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను గ్రామ సర్పంచికి సమాచారం ఇవ్వకుండా కొందరు గ్రామస్తులు, స్థానిక నాయకులు ప్రారంభించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమంలో ప్రజాప్రతినిధిని పక్కన పెట్టి ప్రారంభోత్సవం నిర్వహించడం వెనుక అంతర్గత విభేదాలే కారణమనే చర్చ గ్రామంలో జోరుగా సాగుతోంది.

అధికార కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలు ఏర్పడి ఆధిపత్య పోరుకు దిగినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది.గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో సమన్వయం లోపించడం, పార్టీ నాయకుల మధ్య విభేదాలు బయటపడటం వల్ల కార్యకర్తల్లోనూ అయోమయం నెలకొన్నట్లు సమాచారం. హైమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవానికి సర్పంచిని ఆహ్వానించకపోవడంపై గ్రామంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకత్వం ఎలా స్పందిస్తుందనే అంశం ఆసక్తికరంగా మారింది. గ్రామంలో పార్టీ అంతర్గత విభేదాలను అధిష్ఠానం ఎలా పరిష్కరిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

• ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు



**శ్రీరంగాపూర్, జూలై 21 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణే భవిష్యత్ తరాలకు అమూల్యమైన సంపద అనే సందేశంతో శ్రీరంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మోజెస్ అధ్యాపకుల విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దానిని పెంచి సంరక్షించడం ద్వారా పచ్చని పరిసరాల నిర్మాణానికి తోడ్పడాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ రోజు నాటిన ఒక మొక్క.. రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి, నీడ, జీవనాధారం శ్రీరంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోజెస్ , మరియు జై కురుమూర్తి చిన్ని కృష్ణ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్యాధికారి జయ చంద్రమోహన్

**నారాయణపేట, జూలై 21(జనంసాక్షి):** వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, విరేచనాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయ చంద్రమోహన్ కోరారు.ప్రజలు తప్పనిసరిగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,
ప్రతి శుక్రవారం లేదా వారానికి ఒకరోజు "డ్రై డే" పాటించి ఇంటి లోపల, బయట నీరు నిల్వ ఉండకుండా చూడండన్నారు.నీటి నిల్వ పాత్రలు, సింటెక్స్ ట్యాంకులు, డ్రమ్‌లు, బకెట్లు మొదలైన వాటిని మూతపెట్టి ఉంచాలన్నారు.పూర్తి చేతుల దుస్తులు ధరించండి. దోమతెరలు, దోమ నివారణసాధనాలను ఉపయోగించండనీ సూచించారు.తాగునీటిని మరిగించి లేదా శుద్ధి చేసి మాత్రమే తాగాలనీ తెలిపారు. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, ఒళ్లు నొప్పు లు, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. వైద్యుల సలహా లేకుండా స్వయంగా మందులు వాడవద్దు అని హెచ్చరించారు.సీజనల్ వ్యాధులపై సమాచారం, సలహాలు లేదా సహాయం కోసం జిల్లా ఆరోగ్య శాఖ హెల్ప్‌లైన్ నంబర్: 76800 50297 ను సంప్రదించాలని కోరారు.ప్రజల సహకారంతోనే సీజనల్ వ్యాధులను నివారించగలనన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై ఇంటింటా ప్రచారం

- ప్రతి ఓటరువివరాలు సరిచూసుకోవాలని మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి పిలుపు



**గద్వాల, జూలై 21(జనంసాక్షి):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో గద్వాల పట్టణంలోని 3వ వార్డులో మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి ఇంటింటా అవగాహన ప్రచారం నిర్వహించారు.వార్డు కౌన్సిలర్ నాగుల్ యాదవ్‌తో కలిసి ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియ దాని ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ ఓటరు నమోదు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు.ఒకే వ్యక్తి పేరుతో రెండు ప్రాంతాల్లో ఓట్లు నమోదై ఉంటే వాటిని వెంటనే సరిచేసుకోవాలని అర్హులైన వారందరూ ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాన్ని పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓకు సమర్పించాలని కోరారు.సరైన వివరాలతో ఓటరు జాబితాను రూపొందించడం వల్ల ఎన్నికల ప్రక్రియ మరింత పారదర్శకంగా,ఖచ్చితంగా సాగుతుందని ఆమె తెలిపారు.ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని ప్రతి అర్హుడి పేరు సరైన వివరాలతో ఓటరు జాబితాలో ఉండటం ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని పేర్కొన్నారు.ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే తమ ప్రాంత బీఎల్ఓలను సంప్రదించి అవసరమైన సమాచారం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగుల్ యాదవ్,ప్రజాప్రతినిధులు,వార్డు సభ్యులు,పార్టీ నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- తిరుమలాపూర్ పాఠశాలకు నూతన భవనం నిర్మించాలి: సీపీఎం వినతి



**ఉప్పునుంతల, జూలై 21 (జనంసాక్షి):** ఉప్పునుంతల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని, తిరుమలా పూర్ ప్రభుత్వ పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ అద్దంకి సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.
తిరుమలాపూర్ పాఠశాలకు వెంటనే నూతన భవనం నిర్మించడంతో పాటు బీసీ సంక్షేమ హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. అలాగే విద్యార్థులకు అన్ని పాఠ్యపుస్తకాలను పూర్తిస్థాయిలో అందించడంతో పాటు పాఠశాల యూనిఫాంలు పంపిణీ చేయాలని, మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఉదయం అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్) కూడా అందించాలని సూచించారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, కంసాన్పల్లి జడ్పీహెచ్ఎస్‌లో ఖాళీగా ఉన్న పీటీ ఉపాధ్యాయ పోస్టును వెంటనే భర్తీ చేయాలని కోరారు.
అదేవిధంగా కంసాన్పల్లి ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూల్‌లుగా అభివృద్ధి చేసి, అన్ని తరగతుల్లో డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కంచ హుస్సేన్, బాలయ్య, ప్రజా సంఘాల నాయకులు ఎస్.కె. పాషా, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్‌ఓలదే పూర్తి బాధ్యత.. ఒక్క ఓటు కూడా తొలగించొద్దు

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ, జులై 21 (జనంసాక్షి):** దేశవ్యాప్తంగా కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా బీఎల్‌ఓలు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని,అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం వెల్దండ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పుట్ట రాంరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొన్నారు.ఓటర్ల జాబితా తయారీలో పారదర్శకత పాటించాలని, ప్రజల అభ్యంతరాలు, ఫిర్యాదులను సకాలంలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ప్రజలు కూడా తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ఓటరు జాబితాను పరిశీలించి, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత బీఎల్‌ఓ లేదా ఎన్నికల అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్,బి.ఆర్.ఎస్ నాయకులు జంగిలి నిరంజన్,అంజి మాస్టర్, పోలె అశోక్, శ్రీనివాస్ రెడ్డి, హనుమంతు నాయక్, శుక్రు నాయక్, విజయ్ గౌడ్, గోరటి కొండల్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలి

- బీజేపీ రాష్ట్ర నాయకులు అంటోని రెడ్డి



**కోహెడ, జూలై 21(జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని బిజెపి రాష్ట్ర నాయకులు ఆంటోనీ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కోహెడ మండల కేంద్రంలోని సంఘం భవనంలో పార్టీ మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ అధ్యక్షతన జరిగిన ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి మెదక్ జిల్లాల బిజెపి పార్టీ సర్ ప్రోగ్రాం జోనల్ ఇంఛార్జీ హైకోర్టు న్యాయవాది ఆంటోని రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సంఘం భవనంలో బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ అధ్యక్షతన జరిగిన సర్ కార్యక్రమంపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి హుస్నాబాద్ అసెంబ్లీ బిజెపి బి ఎల్ ఏ 1 గుర్రాల లక్ష్మారెడ్డి తో కలిసి
ముఖ్యఅతిథిగా హాజరైన ఆంటోని రెడ్డి మాట్లాడుతూ మండలంలో సర్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఇంటింటికీ వెళ్లి సర్ ప్రాముఖ్యతను వివరించాలని అవసరమైన పత్రాలు, దరఖాస్తు విధానం గురించి ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. పార్టీ శ్రేణుల సమన్వయం బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ప్రతి బూత్‌లో లక్ష్యాలను నిర్ణయించి రోజువారీ సమీక్ష నిర్వహించాలని ఆయన సూచించారు. అర్హులందరికీ న్యాయం చేసేలా ఎటువంటి రాజకీయ తారతమ్యాలు లేకుండా అర్హులైన ప్రతి ఓటరుకు సహాయం అందించాలని అన్నారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ఖచ్చితమైన ఓటరు జాబితా ఎంతో అవసరమని వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకల స్వర్ణలత -సురేందర్ రెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మం సత్యనారాయణ, పార్టీ మండల ఉపాధ్యక్షుడు తూటి బాపురెడ్డి, జిల్లా నాయకుడు పిల్లి నర్సయ్య, బిజెవైఎం మండల అధ్యక్షుడు నాగు అజయ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు అన్నాడి లక్ష్మారెడ్డి, బూత్ గ్రామశాఖ అధ్యక్షులు బి ఎల్ ఏ 2 బండ సుమన్, ఎడమల రాజు, ముంజ సాగర్, పొన్నాల సాగర్, తదితరులున్నారు.

# ఓపీఎస్ పునరుద్ధరణకు ఉద్యోగుల విజ్ఞప్తి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్‌కు వినతిపత్రం



**నర్సాపూర్, జూలై 21 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి, ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్)ను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్‌కు నర్సాపూర్‌లో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఉద్యోగుల ప్రతినిధులు మాట్లాడుతూ.. సీపీఎస్ విధానం ఉద్యోగుల పదవీ విరమణ అనంతర భద్రతకు భరోసా కల్పించలేకపోయిందన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుని సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు.దీనిపై స్పందించిన ఆంజనేయులు గౌడ్.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుకు కట్టుబడి ఉందన్నారు. సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశం, సర్పంచులు ఉదయ్‌కుమార్, సురేష్ నాయక్, మహేష్ గౌడ్, కృష్ణ గౌడ్, నాయకులు సుధీర్ కుమార్, మన్నె శ్రీనివాస్, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# గాగిల్లాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

- 214 మందికి వైద్య పరీక్షలు-ఉచితంగా మందుల పంపిణీ



**బెజ్జంకి,జూలై 21,(జనంసాక్షి):** మండలంలోని గాగిల్లాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో,బాలవికాస సంస్థ సహకారంతో,సన్‌రైజ్ హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్య కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.శిబిరంలో మొత్తం 214 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు.186 మందికి షుగర్ పరీక్షలు,78 మందికి ఈసీజీ పరీక్షలు నిర్వహించగా,బీపీ పరీక్షలతో పాటు వైద్యుల సంప్రదింపులు అందించారు.అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో అవసరమని,ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం బాలవికాస సంస్థ,సన్‌రైజ్ హాస్పిటల్ అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మ,వార్డు సభ్యులు బండిపెల్లి రమేష్,చింతలపల్లి లత,కొండల్ రెడ్డి,కొమిరే రమ శ్రీనివాస్,సొల్లు బాలయ్య,న్యాలం శారద శ్రీనివాస్,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పైడిపల్లి శంకర్, మాజీ సర్పంచ్‌లు పులి శ్రీనివాస్,మచం శ్రీనివాస్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గర్రెపల్లి అంజయ్య, బొమ్మరవేణి సంతోష్,పంచాయతీ కార్యదర్శి పాము రాజేంద్రప్రసాద్,ఫీల్డ్ అసిస్టెంట్ బుర్ర రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కాన్పులో ముగ్గురు జననం

- ప్రగతి నర్సింగ్ హోమ్‌లో సాధారణ కాన్పు
- ఇద్దరు మగ పిల్లలు ఒక ఆడ పిల్ల జననం




నాగర్ కర్నూల్, జూలై 21 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రగతి నర్సింగ్ హోమ్ ఆస్పత్రిలో మంగళవారం ఒక మహిళకు ముగ్గురు శిశువులు జన్మించి నట్లు డాక్టర్ నూర్జహాన్ తెలిపారు. పెద్ద కొత్తపల్లి మండ లం నారాయణ పల్లి గ్రామానికి చెందిన 22 సంవత్సరాల అనిత మొదటి కాపుపు కోసం సోమవారం ఆస్పత్రికి వచ్చిందని నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నించగా మంగళవారం సాధారణ ప్రసవం జరిగి ఇద్దరు మగ, ఒక ఆడ పిల్లకు జన్మనిచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. తన 40 సంవత్సరాల ప్రాక్టీస్ లో ముగ్గురు పిల్లలు జన్మించడం ఐదవ సారి అని డాక్టర్ నూర్జహాన్ తెలిపారు. ముగ్గురు పిల్లల బరువు రెండు కిలోల చొప్పున ఉన్నారని ముగ్గురు కూడా ఆరోగ్యంగా ఉన్నట్లు ఆమె వివరించారు. సాధారణ కాన్పులో ముగ్గురు జన్మించడంతో తల్లిదండ్రులు అనిత, శివ సంతోషం వ్యక్తం చేశారు.

# మహిళా అదృశ్యం కేసు నమోదు

- స్థానిక ఎస్సై యం.రమేష్



తెలకపల్లి, జూలై 21,(జనంసాక్షి): మహిళ అదృశ్యమైన సంఘటన మండలంలో చోటు చేసుకున్నట్లు స్థానిక ఎస్సై యం.రమేష్ మంగళ వారం తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లక్నారం గ్రామానికి చెందిన గోపాల పార్వతమ్మ (37). ఈ నెల జూలై 13, 2026 ఉదయం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదని, ఈమెకు భర్త గోపాల నిరంజన్ తో 18 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, ఆమె కోసం బంధువుల ఇళ్లతో పాటు తెలిసిన అన్ని ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించలేదని భర్త గోపాల నిరంజన్ తెలపడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ హామీ అమలు చేయాలి.. వెంటనే సీపీఎస్ రద్దు చేయాలి

- టీఎస్ సీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో ఉద్యోగులు సంగారెడ్డి చౌరస్తా నుంచి భారీ బైక్ ర్యాలీ
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు వినతి




సంగారెడ్డి, జూలై 21 (జనంసాక్షి): ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఓ పి ఎస్‌ను అమలు చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు. టీఎస్ సీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో మంగళవారం ఉద్యోగులు సంగారెడ్డి చౌరస్తా నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని అన్నారు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే సీపీఎస్‌ను రద్దు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చినా, రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ హామీ అమలు కాలేదని ఆయన విమర్శించారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని , ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

సీపీఎస్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు తాను పూర్తి మద్దతు ఇస్తానని, వారి సమస్యలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి బలంగా వినిపిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ఈయూ నాయకులు, ఉద్యోగులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విజ్ఞాన వికాస కేంద్రంలో అన్నదానం

రాజాపూర్, జూలై21(జనంసాక్షి): మండల కేంద్రంలో గల విజ్ఞాన వికాస కేంద్రంలో విక లాంగులైన చిన్నారులకు రాధాకృష్ణ తన తల్లి వర్ధంతి సంద ర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. తన తల్లి జ్ఞాపకార్థంగా చిన్నారులకు అన్నప్రసాదం వితరణ చేసే అవ కాశం వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని రాధాకృష్ణ తెలిపాడు.

# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

- రెండు ట్రాక్టర్లు సీజ్ చేసి కేసులు నమోదు చేసిన ఎస్సై పుట్ట మహేష్
- ప్రకృతి వనరుల దోపిడీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

ఉప్పునుంతల, జూలై 21 (జనంసాక్షి): ఉల్పర వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఉప్పునుంతల పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించి, అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసి, సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఉప్పునుంతల ఎస్సై పుట్ట మహేష్ తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్సై పుట్ట మహేష్ మాట్లాడుతూ, ఉప్పునుంతల పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకం, రవాణా, ప్రకృతి వనరుల దోపిడీకి పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

ట్రాక్టర్ నంబర్ టిఎస్ 31 టిఏ 3116 యజమాని కేతేపల్లి భాస్కర్, దిండి చింతపల్లి గ్రామం.ట్రాక్టర్ నంబర్ టిఎస్ 31 టిఏ 6713 యజమాని చింతపల్లి అఖిల్ గౌడ్, లక్ష్మాపూర్ గ్రామం.అలాగే, ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా అక్రమ ఇసుక తవ్వకం లేదా రవాణా జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే ఉప్పునుంతల పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# యాగంలో గోలి.. రైతు సంక్షేమానికి ప్రత్యేక ప్రార్థనలు

- వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలి
- కల్వకుర్తి విశ్వశాంతి మహాయాగంలో పాల్గొన్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్



కల్వకుర్తి రూరల్, జూలై 21,(జనంసాక్షి): ప్రపంచ మానవాళి సుఖశాంతులు, దేశ ప్రజల ఆయురారోగ్యాలు, రైతాంగ సంక్షేమం కోసం కల్వకుర్తి పట్టణం లోని బీఎస్ఎన్ఎల్ మైదానంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్ర 91వ విశ్వ శాంతి మహాయాగంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం పాల్గొన్నారు. వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆయుత చండీ-అతిరుద్ర మహాయాగంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, యాగశాలను సందర్శించారు. వేదపండితుల ఆశీర్వాదం తీసుకుని ధ్వజస్తంభ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ మహాయాగ ఫలంతో రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు నిండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల జీవితాల్లో సంతోషం వెల్లివిరియాలని ఆకాం క్షించారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. భారతీయ సనాతన సంప్రదాయంలో యాగాలు, యజ్ఞాలకు విశిష్ట స్థానం ఉందని ఆయన తెలిపారు. ప్రపంచ శాంతి, ప్రకృతి సమతు ల్యత, మానవాళి సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఇటువంటి మహాయాగాలు సమాజానికి సానుకూల సందేశాన్ని ఇస్తాయని అన్నారు. ప్రజలంతా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములై శాంతి, సామరస్యాల కోసం ప్రార్థించడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా శ్రీశ్రీ కృష్ణ చైతన్య పరిశుద్ధానంద స్వామి మాట్లాడుతూ విశ్వశాంతి, లోకకల్యాణం కోసం నిర్వహిస్తున్న ఈ మహాయాగం ఆగస్టు 3 వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రతిరోజూ వివిధ హోమాలు, ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.

మంగళవారం శ్రీ ఆంజనేయ మన్యు పాశుపత హోమం, చండీ హోమం, నవ గ్రహ హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అభయాంజ నేయ స్వామివారికి లక్ష తమలపాకుల అర్చన, సింధూర అర్చన నిర్వహిం చగా, హనుమాన్ చాలీసా, భగవద్గీత పారాయణాలు, కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య సాగాయి. సుమారు 1,500 మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్‌బాబు, బీచని బాలకృష్ణ, పోలా సురేందర్, మదన మురళి, జూలూరు ప్రకాష్, రాజేందర్, కల్మిచర్ల గోపాల్, వట్టెపు బాలయ్య, సింగం విజయ్ గౌడ్, పుట్ట రామిరెడ్డి, నాగులు నాయక్, కృష్ణారెడ్డి, జంగిలి నిరంజన్, చంద్రశేఖర్ రెడ్డి, కిషోర్, పాండు, నరేష్, రమేష్, ప్రవీణ్, గణేష్, బాలరాజ్, తిరుపతి రెడ్డి, శంకర్, అశోక్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వేదపండితులు, మహిళా భక్తులు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వర్షాల కోసం విద్యార్థుల వినూత్న ప్రార్థనలు

- కప్పకు అభిషేకం చేసి వరుణదేవుడిని వేడుకున్న చిన్నారులు
- చినుకమ్మ ఓ చినుకమ్మ అంటూ గ్రామంలో ఊరేగింపు



కౌడిపల్లి, జూలై 21 (జనంసాక్షి): ఎండల తీవ్రతతో అల్లాడుతున్న వేళ సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని కోరుతూ మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కూకుట్లపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంగళవారం వినూత్నంగా వరుణదేవుడికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పూర్వీకుల నుంచి వస్తున్న గ్రామీణ సంప్రదాయాన్ని కొనసాగి స్తూ చిన్నారులు కప్పకు అభిషేకం చేసి, పూలతో అలంకరించి వరుణదేవుడిని ప్రసన్నం చేసేందుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు "చినుకమ్మ ఓ చినుకమ్మ... మా పొలాలపై కురవమ్మ..." అంటూ వర్ష గీతాలు ఆలపిస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. చిన్నారుల అమాయక భక్తి, ఉత్సాహం గ్రామ స్తులను ఆకట్టుకోగా, గ్రామ ప్రజలు కూడా వారితో కలిసి ప్రార్థనల్లో పాల్గొని మంచి వర్షాలు కురవాలని వేడుకున్నారు.

గత కొద్ది రోజులుగా వర్షాలు లేకపోవడంతో సాగు పనులు నిలిచి పోయాయని, వర్షాధార పంటలు ఎండిపోతాయనే ఆందోళన రైతుల్లో నెలకొన్న నేపథ్యంలో విద్యార్థులు చేపట్టిన ఈ ప్రత్యేక ప్రార్థనలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. వరుణదేవుడి అనుగ్రహంతో త్వరలోనే సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండాలని, రైతుల కష్టాలు తొలగిపోవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రకృతితో మమేకమై జీవించిన మన పూర్వీకులు వర్షాల కోసం ఇలాంటి సంప్రదాయ పూజలు నిర్వహించేవారని, వాటి వెనుక ప్రకృతి పట్ల గౌరవం, వ్యవసాయం పట్ల ఆరాధన దాగి ఉందని తెలిపారు. నేటి తరానికి ఆ సంప్రదాయాలను పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉపాధ్యాయులు వెల్లడించారు.

చిన్నారుల భక్తి, అమాయకత్వంతో చేసిన ప్రార్థనలు ప్రతి ఒక్కరినీ కదిలించాయని, వరుణదేవుడు కరుణించి రైతాంగాన్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అజ్మీరా రామచందర్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కూకుట్లపల్లి గ్రామంలో నిర్వహించిన ఈ వినూత్న ప్రార్థనలు గ్రామీణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలవడంతో పాటు, ప్రకృతి పరిరక్షణ, వ్యవసాయం పట్ల చిన్నారుల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమంగా విశేష ఆదరణ పొందాయి.

# దౌదర్పల్లి ప్లాట్ల లబ్ధిదారులకు హైకోర్టు ద్వారా న్యాయము

- జిల్లా కలెక్టర్‌కు ఉత్తర్వులు అందజేత.
- లబ్ధిదారుల ప్రతినిధి, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మోహన్ రావు

**గద్వాల నడిగడ్డ, జులై 21(జనంసాక్షి);**
గద్వాల పట్టణం దౌదరిపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 968, 969,979,980 983,984 లలో ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ,ఎస్ టి, బీసీ, మైనారిటీ, ఈ డబ్ల్యూ ఎస్ వర్గాల వారికి ఇండ్లకు కేటాయించాలని హైకోర్టు ఉత్తర్వులను మంగళవారము జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మోహన్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013లో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన పట్టా సర్టిఫికెట్లు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం వారికి కేటాయించిన స్థలంలో నర్సింగ్ కళాశాల, ఏరియా ఆసుపత్రి నిర్మాణముల కొరకు కేటాయించిన సందర్భంలో బాధితులు 2022 సంవత్సరంలో రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా ఉన్నత న్యాయస్థానము బీదల పక్షాన కేసు మొదటి విడతగా తుది తీర్పు డబ్ల్యూ బి నెంబర్ 28 124 అండ్ బ్యాచ్ 2022. 24 ఏప్రిల్ 2026 సంవత్సరము లో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు ఉత్తర్వులు ఇచ్చారని,అట్టి ఉత్తర్వు కాపిని జిల్లా



కలెక్టర్ కి ఇవ్వగా వారు సానుకూలంగా స్పందిస్తూ తప్పనిసరిగా హైకోర్టు ఉత్తర్వులను పరిగణలోకి తీసుకుంటానని చెప్పడం జరిగిందనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మొత్తము 615 మంది లబ్ధిదారులు హైకోర్టు లో కేసు వేయగా మొదటి విడతగా పైన కనబరిచిన ఉత్తర్వులు పోగా మిగిలిన వాటికి కూడా త్వరలో తీర్పు వెలువడనున్నదని దాన్ని కూడా కలెక్టర్ స్పందించి అన్ని వచ్చిన తర్వాత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులు జరుపబడునని హామీ హామీ ఇచ్చినట్టు మోహన్ రావు తెలిపారు. వీరితోపాటు సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు ఎస్.పి.అచ్చన్న గౌడ్ పాల్గొన్నారు.

# లింగాయత భవన నిర్మాణ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- రెవెన్యూ అధికారులతో సమగ్ర విచారణ జరిపించండి
- వీరశైవ లింగాయత్‌లు కలెక్టర్‌కు వినతి

**సంగారెడ్డి, జూలై 21 (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం వీరశైవ లింగాయత సమాజం భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇప్పపల్లి నర్సింలు మాట్లాడుతూ...
వీరశైవ లింగాయత సమాజానికి లింగాయత భవన్ నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఆక్రమణలను వెంటనే తొలగించాలన్నారు . ప్రభుత్వ రికార్డుల ప్రకారం భూమిని సమాజానికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. దీంతోపాటు లింగాయత భవన్ నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా మార్గం సుగమం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం కేటాయించిన భూమిని పరిరక్షించి, సమాజ హక్కులను కాపాడేలా రెవెన్యూ అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని విజ్ఞప్తి



చేశారు. సమాజ స్థలాన్ని ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమగ్రంగా పరిశీలించి, నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా వీరశైవ లింగాయత్ జిల్లా నాయకులు, మండలాల ప్రతినిధులు, సమాజ సభ్యులు పాల్గొన్నారు.

# ఆగస్టు 30న గండిగూడెం గ్రామ దేవతల విగ్రహా ప్రతిష్టాపన

- పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..

**అమీన్పూర్, జూలై21 (జనంసాక్షి):** అమీన్పూర్ డివిజన్ పరిధిలోని గండిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామదేవతల ఆలయాలలో ఆగస్టు 30న ప్రతిష్టాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులతో కలిసి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఆలయంలో దుర్గమ్మ, భూలక్ష్మమ్మ, చిత్తారమ్మ దేవతల విగ్రహాలను ప్రతిష్టించబోతున్నట్లు తెలిపారు. పనులు తుది దశకు చేరుకున్నాయని పేర్కొన్నారు. మరో రెండు వారాల్లో పనులు పూర్తిచేసి.. ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు.

**జంగంకుంట ఆక్రమణలపై కఠిన చర్యలు..**
సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్క్ పరిధిలోని జంగంకుంట పరిధిలో ఇటీవల కొందరు మట్టి నింపుతూ ఆక్రమణలకు పాల్పడడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల దయారా గ్రామస్తులు ఈ అంశం పైన ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయగా.. మంగళవారం ఉదయం స్థానికులతో కలిసి కుంటను



పరిశీలించారు. కుంటకు ఒక వైపు నుండి మట్టి నింపుతూ అక్రమించేందుకు ప్రయత్నించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక తహసీల్దార్ తో ఫోన్ లో మాట్లాడి.. కుంటను ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. కుంట పరిరక్షణకు సంపూర్ణ సహకారం అందిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే పాటు మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు రాజు, భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నెలలుగా నిరుపయోగంగా ఉన్న పాత బోరు.. గ్రామస్తులకు ఇబ్బందులు

**మనపాడు జులై 21(జనంసాక్షి):**
అమరవాయి గ్రామంలో చంద్రన్న ఇంటి దగ్గర పాత బోర్ ఉన్నది, అందులో మోటార్ కాలిపోవడం వలన నిరుపయోగంగా ఉండేది.
గ్రామ సర్పంచ్ పి హుస్సేన్ గారు తక్షణమే స్పందిస్తూ బోరు నుండి మోటార్ ను వెలికి తీయించి దాన్ని రిపేర్ చేయించి, రెండించుల నీళ్లను ఇలా పారించడం జరిగింది.
ఈరోజు ఎస్సీ ట్యాంకి దీన్ని కనెక్ట్ చేయడం జరిగింది. భగీరథ వాటర్ రానప్పుడు మనకు అవసరమైనప్పుడు నీళ్లను వాడుకునే అవకాశం ఉంటుంది.



గ్రామ ప్రజలకు వాటర్ సమస్య లేకుండా ఉపయోగపడుతుంది.
ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హుస్సేన్,, సమద్,, వార్డ్ మెంబర్స్ రాజేష్,, జాంగిర్ భాష,, బిసన్న,, మెకానిక్ భాష ,, తదితరులు.

# కల్యాణ లక్ష్మీ పథకం పేదలకు వరం

- మార్కెట్ చైర్మన్ శివారెడ్డి



**నారాయణపేట, జూలై 21(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం పేదలకు వరమని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి అన్నారు.మంగళవారం నారాయణపేట మండలం జాజపురం రైతు వేదికలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,డిసిసి మాజీ అధ్యక్షుడు కే.శివకుమార్ రెడ్డి ఆదేశాలమేరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ 237 మందికి,సి ఎం రిలీఫ్ కింద 34 మందికి చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి , మత్స్యకార సంఘం కాంత్ కుమార్ , ఎమ్మార్వో అమరేంద్ర కృష్ణ,వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి 2025-26లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినికి నగదు బహుమతి



**రేవల్లి, జూలై 21(జనంసాక్షి):** విలేజ్ ఇన్ పార్టిసిపేషన్ సంస్థ నిర్వహణలో మండల స్థాయిలో ఎస్ఎస్సి 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రథమ స్థానంలో నిలిచిన బాలికలకు రూ.5000 నగదు బహుమతిని అందజేసే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రేవల్లి మండలంలో మొదటి బహుమతిని జడ్పీహెచ్ఎస్ తల్పునూర్ పాఠశాల విద్యార్థిని కాళ్ళ పావని, తండ్రి కాళ్ళ నారాయణ సాధించారు. ప్రతిభ కనబరిచిన పావనికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య చేతుల మీదుగా 5000/- నగదు బహుమతిని అందజేశారు.
విలేజ్ ఇన్ పార్టిసిపేషన్ సంస్థ మండల స్థాయిలో బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఎస్ఎస్సి పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన బాలికలకు నగదు బహుమతులు ఇచ్చి వారిని ప్రోత్సహిస్తోంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కాళ్ల పావని సాధించిన విజయం గ్రామానికి, పాఠశాలకు గర్వకారణమని పలువురు కొనియాడారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లం బోధించాలి

**కృష్ణ, జూలై 21 (జనంసాక్షి):**
ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం బోధించాలి అని కృష్ణ మండలం కున్సీ గ్రామ తలిదండ్రులు కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే పిల్లలు ప్రపంచానికి దిక్సూచిగా మారాలని కున్సి గ్రామ ప్రజలు ఆకాంక్షించారు. అంగన్ వాడీ, 1, 2, 3వ తరగతులకు ఈ ఏడాది నుండే విద్యార్థులకు ఆంగ్లంలో పాఠాలు బోధించాలని, ఎంపీపీస్ ప్రధానోపాధ్యాయులు నరసింహ కు సర్పంచ్ మ్యాకలి సురేష్‌తో కలిసి గ్రామ ప్రజలు వినతి పత్రం అందించారు.
వచ్చే ఏడాది ఒక్కొక తరగతి పెంచుతూరెండేళ్ళలో పాఠశాల తరగతులలో ఆంగ్లంతో కూడిన విద్యా బోధన జరగాలని వారు కోరారు. భవిష్యత్తులో కున్సి గ్రామ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రపంచస్థాయి జ్ఞానాన్ని సులభంగా అర్థం చేసుకుని మెరుగైన జీవన విధానాన్ని సృష్టించాలనితెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం బోధించాలి అని వినతి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే పిల్లలు ప్రపంచానికి దిక్సూచిగా మారాలని కున్సి గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.
అంగన్ వాడీ, 1, 2, 3వ తరగతులకు ఈ ఏడాది నుండే విద్యార్థులకు ఆంగ్లంలో పాఠాలు బోధించాలని, ప్రధానోపాధ్యాయులు నరసింహ సర్పంచ్ మ్యాకలి సురేష్ తో కలిసి గ్రామ ప్రజలు వినతి పత్రం అందించారు.